

ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీగా వస్తున్న ప్రజలు



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్

# కేసీఆర్ పాలనలోనే తండాల్లో అభివృద్ధి, సంక్షేమం

- ప్రజలు బీఆర్‌ఎస్ వైపే..
- కాంగ్రెస్, బీజేపీ గ్యారెంటీ లేని, మాయమాటలు నమ్మొద్దు
- ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలి
- ఇల్లెందు పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్



ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే హరిప్రియకు పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఇల్లెందు రూరల్, నవంబర్ 20: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలోనే తండాలు, గూడేలు గ్రామ పంచాయతీలుగా మారాయని, అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయని బీఆర్‌ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. తండాలను పంచాయతీలుగా చేసి కుంటుపడిన అభివృద్ధిని ప్రగతిపథంలో నడిపించిన సీఎం కేసీఆర్ పరిపాలనకు మరోసారి ఓటు వేసి కృతజ్ఞతను చాటుదామన్నారు.సోమవారం మండలంలోని చల్లసముద్రం, రేపల్లెవాడ, సుదిమళ్ల, పూబెల్లి, మొండితోగు, విజయలక్ష్మీనగర్, తిలక్‌నగర్ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల్లో సైతం అభివృద్ధి పనులు జరిగాయని, ఎక్కడికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతూ స్వాగతిస్తున్నారని, ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. గ్రామాల్లోని సీసీ రోడ్డులో ప్రచారం చేస్తున్నప్పుడు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. తనను గెలిపించిన ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా సంక్షేమ పథకాలు, అభివృద్ధి అందజేస్తూ చూసుకున్నానని, గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ సమస్యలు తెలుసుకొని పరిష్కరించినట్లు వివరించారు. నేడు అభివృద్ధిని గమనిస్తున్న ప్రజలు ప్రచారంలో స్వచ్ఛందంగా భాగస్వాములు అవుతున్నట్లు తెలిపారు. నిన్న మంత్రి కేటీఆర్ రోడ్‌షోలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలిరావడంతో అభినందించారన్నారు. పోడు పట్టాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని, కొందరు రానివారికి ఎన్నికల అనంతరం మంజూరు చేస్తారన్నారు. సీఎం కేసీఆర్ పరిపాలనకు మరోసారి ఓటు వేసి కృతజ్ఞత చాటుదామన్నారు. గతంలో గ్రామాలను.. నేడు గ్రామాలను చూస్తే తేడా స్పష్టంగా కనిపిస్తుందని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను అమలు చేస్తారని పేర్కొన్నారు. అందులో రూ.400కే గ్యాస్, ఆసరా పెన్షన్ విడతల వారీగా రూ.5వేలు, నిరుపేద మహిళలకు జీవనభృతి రూ.3వేలు అందజేస్తూ మహిళా సంక్షేమానికి బీఆర్‌ఎస్ కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం అందిస్తారని వివరించారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరాయి. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య, జడ్పీటీసీ ఉమాదేవి, పార్టీ మండల అధ్యక్షుడు శీలం రమేశ్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, కోఆప్షన్ సభ్యుడు ఘాజీ, మండల ఉపాధ్యక్షుడు బానోత్ రమేశ్, సొసైటీ డైరెక్టర్ లష్కర్, పూనెం కమల, హనుమ, కాంతారావు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా హరిప్రియకు హారతి ఇస్తున్న మహిళలు

## పట్టణంలోని వార్డుల్లో బీఆర్‌ఎస్ ప్రచారం



ఇల్లెందు: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మడత

ఇల్లెందు, నవంబర్ 20: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ సోమవారం పట్టణంలోని 21, 22, 23, 24వ వార్డుల్లో నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే హరిప్రియ ఇల్లెందు పట్టణానికి రూ.315 కోట్లు తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ఆరు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న బస్‌డిపోను తీసుకొచ్చారని కొనియాడారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో 5వ నంబర్ ఉన్న కారు గుర్తుపై ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ రంగనాథ్, జానీపాషా, తారా, రవి శంకర్, కమల్‌కోరి, స్రవంతి, ధనలక్ష్మి, కొర్లపాటి కిరణ్, కొప్పుల సమ్మయ్య, పాలడుగు రాజశేఖర్, మల్లేష్, మునాఫ్, శివ, అజయ్ తదితరులున్నారు.

**చింతోనిచెలకలో..**



టేకులపల్లి మండలం చింతోనిచెలకలో ప్రచారం చేస్తున్న నాయకులు

టేకులపల్లి, నవంబర్ 20: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం మండలంలో నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. సోమవారం మండలలోని చింతోనిచెలక గ్రామంలో జిల్లా నాయకుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు, సర్పంచ్ ఈసం నీలమయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి, ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు



సీమంతం చేస్తున్న సీడీపీవో తార

టేకులపల్లి, నవంబర్ 20: మండలంలోని తొమ్మిదోమైలు తండా అంగన్‌వాడీ–1, 2 సెంటర్లో సూపర్‌వైజర్ అనురాధ ఆధ్వర్యంలో సీడీపీవో కేఎం తార సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాస వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

## సప్లిమెంటరీ ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 20: సప్లిమెంటరీ ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల పరిశీలించారు. జిల్లాకు మొదటి విడత కేటాయించిన ఈవీఎంలకు అదనంగా 160 బ్యాలెట్ యూనిట్లు ఎన్నికల సంఘం కేటాయించినట్లు చెప్పారు. బ్యాలెట్ యూనిట్లను గోదాంలో భద్రపరిచామన్నారు. సీసీ కెమేరాలు పరిశీలించి తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నుంచి ఎంఏ రజాక్, సంతోశ్‌కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్, నవీన్ పాల్గొన్నారు.

# నమ్ముకున్న వారికి సముచిత స్థానం కల్పిస్తాం

### బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియ, పార్టీలో చేరిన వారితో హరిప్రియ

టేకులపల్లి, నవంబర్ 20: పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఇల్లెందు బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. మండలంలోని గోలీయ తండా గ్రామ పంచాయతీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50మంది బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గోలీయతండాలో హరిప్రియ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆమె గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంత మంది మాయమాటలు చెబుతూ వస్తున్నారని, వారి కళ్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఏ ఒక్క కార్యకర్తకు ఎలాంటి సమస్య వచ్చినా నాకు ఫోన్ చేసిన గంటలోనే అక్కడ వాలిపోతానన్నారు. ఎవరు భయపెట్టినా భయపడకుండా నిర్భయంగా మీ ఓటుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి నన్ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి బోడ బాలునాయక్, ఎంపీటీసీ జాలది అప్పారావు, నాయకులు బానోత్ రామానాయక్, మాలోత్ రాజేందర్, మౌలన, బానోత్ బన్సీలాల్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, అనంతుల శ్రీను, బానోత్ రవి, బోడ ప్రసాద్, మూడ్ శోభన్, బోడ రవి, భూక్యా ప్రవీణ్, బోడ హుస్సేన్, నరేశ్, చందర్, బిచ్చు, సక్రు, బానోత్ మణిశర్మ, గణేశ్ పాల్గొన్నారు.